

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

18 వ వసంతంలోకి

శుక్రవారం 20 డిసెంబరు 2024


## సఫాయి కార్మికులందరికీ ఐడెంటి కార్డులు, ఈపీఎఫ్ ఖాతా నెంబర్లు నెలలోపు ఇవ్వాలి







- సఫై కార్మికుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి: సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేష్
- జాతీయ కర్మ చారి కమిషన్ చైర్మన్‌కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ

మిగతా 5లో

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

: జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి





మిగతా 4లో

## కేసులను త్వరితగతిన పరిష్కరించండి..

### పోలీస్ స్టేషన్ సందర్శనలో ఏసీపీ మధు





బెజ్జంకి,సూర్యన్యూస్: నేరాల సంఖ్య తగ్గించి శాంతి భద్రతలపై దృష్టి సారించాలని ఏసీపీ మధు అన్నారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను అయన సీఐ శ్రీనుతో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు.రికార్డులను తనిఖీ చేసి దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు.కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,అసాంఘిక కార్యకలాపాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏసీపీ మధు సూచించారు.ఎస్సై కృష్ణారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు



- 9 మంది అనుభవిజ్ఞులైన వైద్యాధికారులతో ఉచిత వైద్య పరీక్షలు,
- నేడు మెదక్ జిల్లా వైద్యశాలలో దివ్యాంగులకు వైద్య శిబిరం నిర్వహణ
- డి ఆర్ డి ఓ, డి డబ్ల్యు ఓ, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమన్వయంతో వైద్య శిబిరం ఏర్పాటు
- మెదక్ జిల్లాలో దివ్యాంగులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...

దివ్యాంగుల కొరకు ఈనెల 20వ తారీకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి దివ్యాంగుల వైద్య శిబిరం ఏర్పాటుపై ఆయన మాట్లాడుతూ గత దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగులకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఓ, డి డబ్ల్యు ఓ అధికారుల సమన్వయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగుల ఆరోగ్య పరిరక్షణపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, అన్నారు. మెదక్ జిల్లా ఆసుపత్రిలో ఈనెల 20 శుక్రవారం ఉచిత వైద్య శిబిరంలో ఈశ్వర్ దాస్ (జనరల్ సర్జన్), సురేందర్ (ఆర్థోపెడిక్,) పావని( స్త్రీ వైద్యనిపుణులు), డి కిరణ్ (ఈ ఎన్ టి), డాక్టర్ రాజేష్ (ఆప్తమాలజిస్ట్,), డాక్టర్ గ్రేస్ (ఫిజియోథెరపిస్ట్),డాక్టర్ ప్రదీప్ (మానసిక వైద్య నిపుణులు), మాధవి (డెంటల్ సర్జన్,) డాక్టర్ కరుణాకర్ (ఫిజియోథెరపిస్ట్, ఊపిరితిత్తులు శ్వాసకోస వ్యాధి నిపుణులు) నిష్ణాతులైన వైద్యులచే దివ్యాంగులకు చికిత్సలు అందించడం జరుగుతుంది అన్నారు ఈ సదవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ముదిరాజ్ హక్కుల పోరాట దిక్సూచి కొరివి కృష్ణ స్వామి

## -ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : హైదరాబాదును దేశానికే ఆదర్శనంగా తీర్చిదిద్దిన మహెూన్నతమైన వ్యక్తి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో కొరివి కృష్ణస్వామి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతుబంధు మాజీ డైరెక్టర్ మేడికాయల వెంకటేశం ముదిరాజ్ తో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... ముదిరాజుల సంక్షేమమే కాకుండా అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆనాడే బీజం వేసిన మహెూన్నతమైన వ్యక్తి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని అన్నారు. హైదరాబాద్ కు ఏనాడో నక్షను అందించిన కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ ఏనాడూ కూడా తన కుటుంబం గురించి గానీ తన గొప్పతనం గురించి కానీ ఆలోచించకుండా జీవితాంతం ముదిరాజ్ జాతితో పాటు బహుజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి అన్నారు.తొలి మేయర్ గా హైదరాబాద్ యొక్క దశ దిశలను నిర్ణయించి భారతదేశానికే హైదరాబాదును ఆదర్శంగా తీర్చి దిద్దడం వల్లే నేడు తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ ఆయ-ువుపట్టుగా నిలిచిందన్నారు. ముదిరాజ్ జాతి కోసం ఆనాడే రాష్ట్ర సంఘం ఏర్పాటు చేసి ముదిరాజ్ హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు జంగిటి ఆనందం,చెరుకు నారాయణ, ఇట్టబోయిన శ్రీశైలం, ఇట్టబోయిన బాబు, పడితే లింగం, కొత్త బాలరాజ్, రాగిరి చంద్రం, నిమ్మల శేఖర్, బాల్లింగ్ రమేష్, చెరుకు ఎల్లేశ్, యాట పెద్ద రాజు, గడ్డమీది రాజేశం, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా రాజీనామా చేయాలంటూ ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ డిమాండ్



సిద్దిపేట:మేజర్ న్యూస్: సాక్షాత్తు భారత పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతైన బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసన వ్యక్తం చేస్తూ ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ సిద్దిపేట కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు.స్థానిక కోర్టు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు మాట్లాడుతూ అరే బాయ్ అమిత్ షాజీ ముమ్మాటికి మా భగవానుడు బాబా సాహెబ్ అంబేద్కరే అని అన్నారు. మీరన్నట్టుగా ఏ భగవానుడు కూడా ఈ దేశ ప్రజలందరి బతుకులు మార్చలేకపోయారని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మీద మండిపడ్డారు.ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలని వేల సంవత్సరాలుగా అణిచివేసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా బానిసత్వంలోకి నెట్టివేసిన చరిత్ర మీ భగవానులది మీది మీ అగ్రవర్ణ సమాజానిది అని చివరికి మీరు నిరంతరం పలుకుతున్న రామ నామం కూడా ఆ శ్రీరాముడు కూడా ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజల బతుకులను ఏమాత్రం మార్చలేకపోయాడని అన్నారు. నిజంగా మీరన్నట్టే మా దేవుడు అంబేద్కరేనని ఈ కోట్లాది పీడిత వర్గాల ప్రజల తలరాతలను,చివరికి మీ తలరాతలను కూడా భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం ద్వారా ఈ దేశ తలరాతనే మార్చినటువంటి ఘనుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు.బాబా సాహెబ్ మీద మీ ఓర్వ లేనితనం బయట పడింది ఇక కాస్కో మిస్టర్ అమిత్ షా ఈ దేశ ప్రజలకు మీరేంటో మీ వెనకాల ఉన్న మీ సంఘ పరివార్ ఏంటో భారత రాజ్యాంగం పట్ల,అది నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల మీ కుట్ర ఏమిటో బయటపడిందని వెంటనే తన వ్యాఖ్యలని వెనక్కి తీసుకొని దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని లేదంటే ఏ భారత రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కుల ద్వారా మీరు ఏ కుర్చీలో కూర్చున్నారో వెంటనే ఖాళీ చేసి రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో మీ కుట్రని దేశ ప్రజలందరికీ తెలియజేసి మిమ్మల్ని తీసేసే పరిస్థితి రాబోతుందన్నారు. అదేవిధంగా నాటినుండి నేటి వరకు అగ్రవర్ణ రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ పార్టీ,సోషలిస్టు,కమ్యూనిస్టుల పేరుతో ఇతర అగ్రవర్ణ సమాజా రాజకీయ పార్టీలన్నీ కూడా భారత రాజ్యాంగానికి అంబేద్కర్ కి అడుగడుగునా అడ్డుపడుతున్న శక్తులేనని కనుక ఈ దేశ అట్టడుగువర్గాల ప్రజల బ్రతుకులు నేటికీ మారకుండా కుట్ర పన్నుతున్నారు.ఈ దేశ మెజారిటీ ప్రజలైన అట్టడుగు వర్గాల ప్రజల బ్రతుకులు మారాలంటే వందకి 100% భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయగల అట్టడుగు వర్గాల నాయకత్వమే ఈ దేశానికి శిరోధార్యం అని అన్నారు. సీనియర్ న్యాయవాది ఏ బాపురావు మాట్లాడుతూ బీజేపీ పాలనలో మీ కుట్రలు ఇక చాలు మీరు నిరభ్యంతరంగా తప్పుకోవచ్చు లేదంటే మేమే తోసేసేటువంటి పరిస్థితులు కూడా తీసుకొస్తాము ప్రపంచంలోకెల్లా అతి గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం అంటే ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలందరిని అవమానించినట్టేనని అందుకు వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి.యాదగిరి,జె.యాదగిరి ప్రకాష్, ప్రసాద్,ప్రవీణ్,లావణ్య,అరుణ, లయ రాజ్ కుమార్,పర్వతం రాములు,వెంకటేష్,శ్రీనివాస్,రాజేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

## దళితుల పట్ల బిజెపి చిత్తశుద్ధి బయటపడింది : డీసీసీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి



సిద్ధిపేట:మేజర్ న్యూస్: రాజ్యసభ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డీసీసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో సిద్ధిపేట పట్టణంలోని పాత బస్టాండ్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని నినదించారు.అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పూజల హరికృష్ణతో కలిసి డీసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బిజెపి అవమానించిందని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర ఎంపీలు అమిత్ షా బే శరతుగా క్షమాపణ చెప్పాలని ప్రశ్నించేందుకు పార్లమెంట్ రాజ్యసభకు వెళుతుండగా బిజెపి నాయకులు వీధి గుండాల్లాగా వ్యవహరిస్తూ అడ్డుపడ్డారని బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అమిత్ షా రాజ్యాంగాన్ని రాసిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ పై వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు.బిజెపి మొదటి నుంచి దళితుల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని వాళ్ళ చిత్తశుద్ధి ఇప్పటికైనా బయటపడిందని దళిత ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.అంబేద్కర్ ని అవమాన పరిచిన వారికి పుట్టగతులుండవని వచ్చే ఎన్నికల్లో బిజెపి పతనానికి వారే నాంది పలికారని అన్నారు. అధికారంలో ఉన్నామన్న అహంతో ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని నిండు సభలో అంబేద్కర్ ని విమర్శిస్తున్న సమయంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రధానమంత్రి మోడి కూడా అమిత్ షాను వెనుకేసుకురావడం సిగ్గుచేటన్నారు.అమిత్ షా దేశ ప్రజలందరికీ శిరస్సు వంచి క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ విడిచి పెట్టదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక డంప్ లను సీజ్ చేసిన అధికారులు



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని జాలపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను గురువారం సీజ్ చేసినట్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాలపల్లి గ్రామంలో మోయ తుమ్మెద వాగు నుంచి గ్రామానికి చెందిన మెతుకు రామకృష్ణారెడ్డి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా 16 ట్రాక్టర్ల ఇసుకను తన వ్యవసాయ భావి వద్ద నిలువ చేసినట్లు తెలిపారు. ఈ యొక్క ఇసుక డంపులను మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకొని తమకు అప్పగించినట్లు తెలిపారు. దీంతో పంచనామా నిర్వహించి ఇసుక డంపులను సీజ్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ట్రైని ఎస్సై సౌజన్య కానిస్టేబుల్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాధితుని కుటుబానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి- సంజీవరెడ్డి



దుబ్బాక అర్సి. మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని చెల్లపూర్ రెండవ వార్డ్ పరిధిలో గురువారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మెరకు రెండవ వార్డ్ కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి- సంజీవరెడ్డి రెండవ వార్డ్ కు చెందిన బాధితుడు పొన్నబోయిన సహర్ష కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు. కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం చాలా ఉపయోగకరంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పర్శరములు రామరాజు కనుకవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీలో నివసించే బీహార్'కు చెందిన అరవిందరామ్(26 సం") అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పేద కుటుంబానికి అండగా నిలుస్తూ వి.వి.ఆర్ ఫౌండేషన్ తరఫున అంత్యక్రియల నిమిత్తం అయిదు వేల రూపాయల(5,000/) ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కష్టకాలంలో వి.వి.ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు, రవీందర్ రెడ్డి, దీననాథ్, జైరాం, కృష్ణ సింగ్, మహేష్ రామ్, బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బర్తరఫ్ చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్

సంగారెడ్డి మేజర్ న్యూస్. – పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్ గారిని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం సంగారెడ్డిలో దళిత బహుజన సంఘాలతో ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ మహనియుడు అంబేద్కర్ అంటే బిజెపి ఆర్ఎస్ఎస్ కు ఎంత అక్కసు ఉందో రాజ్యాంగం మీద జరిగిన చర్చకు జవాబు సందర్భంగా నిండు సభలో రాజ్యాంగం ను డా అంబేద్కర్ ను అవమాన పర్చిన అమిత్ షాను ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడు అని తక్షణమే రాజీనామా చేయాలని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బైండ్ల అశోక్, రామారావు, అనంతయ్య, లక్ష్మయ్య, జైపాల్ నాయక్, రాజేందర్ నాయక్, అన్వర్, పవన్,శ్రీకాంత్, అఖిల్ దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు.

## అడ్డుకుంటే ఉద్యమాలు ఆగవు: మాల మహానాడు జిల్లా కన్వీనర్ బాల పోచయ్య



నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీసుల అదుపులో ఉన్న మాల మహానాడు నాయకులు

మేజర్ న్యూస్, నంగునూర్: శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఉద్యమకారులను అడ్డుకుంటే ఉద్యమాలు ఆగమని మాల మానాడు జిల్లా కన్వీనర్ బాల పోచయ్య అన్నారు. హలో మాల.. చలో అసెంబ్లీ ముట్టడి కార్యమానికి వెళ్ళకుండా గురువారం తెల్లవారు జామున ముందస్తుగా మాల మహానాడు నాయకులను అరెస్ట్ చేసి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం మా ఆత్మ గౌరవాన్ని కించపరిచే విదంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. మాలాలను చిన్నచూపు చూసే విదంగా మాట్లాడిన , చర్యలకు పాల్పడిన నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లిబిల్లి నర్సింగరావు, దాసరి రమేశ్, పులి రవి, జెల్ల మహేందర్,జజాల కనకరాజు. తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల లో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల : భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ పై అమిత్ షా అవమానకర మాటల.జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారిఆదేశాల మేరకు ఈరోజు చేర్యాల గాంధీ చౌరస్తా లో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. చేర్యాల మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి గారు మాట్లాడుతూ పార్లమెంటులో జరిగిన చర్చలో భాగంగా అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు బిజెపి కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంటుంది. అంబేద్కర్ అంటేనే మతతత్వ పార్టీ అయిన బిజెపికి చిన్న చూపు, అంబేద్కర్ ని అవమానపరిస్తే, దేశ ప్రజలను అవమానపరిచినట్టే, ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి, అంబేద్కర్ పేరుకు బదులు దేవుని స్మరిస్తే పుణ్యం వస్తుందని అమిత్ షా మాట్లాడటం సిగ్గుచేటు, ఈ దేశ రాజ్యాంగ సృష్టికర్త మాకు దేవుడు. మేము దేవుడిని స్మరించే కంటే మా బతుకులు బాగుపడే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ పేరు తలచడం మాకు మంచిది. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉందని అధికార మదంతో విర్రవీగితే రానున్న రోజుల్లో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.. అమిత్ షా నీ తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి ఉపసంహరించాలి, లేదంటే ఈ నిరసనను మరింత ఉధృతం చేస్తాం అంటూ హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మా ఆగం రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం కౌన్సిలర్ తారా యాదగిరి మార్కెట్ డైరెక్టర్ తడక లింగం బండారి కనకయ్యమాజీ పిఏసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్క సంతోష్ రెడ్డి సీనియర్ నాయకులు ఎండి జారుద్దీన్ బండి శ్రీనివాస్ గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల వినీత్ ఎండి తహేర్ నీలం సన్నీ వేణు తదితరులు పాల్గొన్నారు

## వరి నారుమడిలో యాజమాన్య పద్ధతులు వివరిస్తున్న మండల వ్యవసాయ అధికారి సతీష్



కోహెడ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి సతీష్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి వరి నారుమడుల్లో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. యాసంగిలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన నారు సరిగ్గా ఎదగదు. కావున రైతులు నారుమడిలో యాజమాన్య పద్ధతులు మేలుకువలను పాటించవలసి ఉంటుంది. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నపుడు ఒక కిలో యూరియా కి దీంతోపాటు 2 గ్రాముల మాంకోజెబ్ ం కార్బెండజిమ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేసుకోవాలి. చలి తీవ్రత వలన నారుమడిలో జింకులోపాన్ని గమనించడం జరుగుతుంది .దీని నివారణకు రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. రాత్రి ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలు సెల్సియస్ కంటే తగ్గినప్పుడు చలి తీవ్రత పెరిగి సరిగ్గా నారు ఎదగక ఎర్రబడి కొన్నిసార్లు చనిపోతుంది .చలి సమస్యను అధిగమించడానికి నారుమల్లపైన ఇనుప చువ్వలు వెదురు కర్రలతో ఊతం ఇచ్చి పైన పలుచని పాలిథిన్ షీట్/పాలిపూవెన్ యూరియా బస్తాలతో తయారుచేసిన పట్టాలతో సాయంత్రం వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి. రాత్రి వేళల్లో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసివేసి కొత్తనీరు పెట్టాలి. కాండం తొలిచే పురుగు బారి నుండి కాపాడుకోవడానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకి సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లజోల్ 0. 6గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీధర్ రెడ్డి,శివ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## గుండె నొప్పితో ఏఆర్ కానిస్టేబుల్ మృతి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ లో నివసిస్తున్న డివిఆర్ రాజు ఏ ఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం రోజున ఉదయం ఇంట్లో గుండె నొప్పి వచ్చి క్రింద పడిపోగా కుటుంబ సభ్యులు వెంటనే సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా డాక్టర్ పరిశీలించి మరణించినట్లు ధ్రువీకరించడం జరిగింది. మృతుడు రాజు కు భార్య లావణ్య, కూతురు వసుధ, కొడుకు మణిశంకర్ రాజు ఉన్నట్లు పోలిస్ అధికారులు తెలిపారు. పోలీస్ కమిషనర్ అనురాధ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి గుండె నొప్పితో కస్మాత్తుగ చనిపోయినందుకు సంతాపం వ్యక్తం చేసి పరామర్శించారు. డిపార్ట్మెంట్ తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, ధరణి కుమార్, రాజేష్, ఆర్ఎస్ఐ నిరంజన్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి రాజు మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరఫున 30 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియలలో ఏఆర్ సిబ్బంది బ్యాచ్ మెంట్ పోలీసులు, హెడ్ కానిస్టేబుళ్లు, చిన్ననాటి మిత్రులు, పోలీస్ సిబ్బంది సిద్ధిపేట గణేష్ నగర్ ప్రజలు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు



రేగోడు మేజర్ న్యూస్ :మాల మహానాడు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన నాయకులకు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ముందస్తు అరెస్ట్ చేశామని ఎస్సై పోచయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చయ్య, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు, కిష్టయ్య, బాలయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత : విరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరు పల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామనికి చెందిన కంకణాల పోశవ్వ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక [illegible] అందజేశారు. భవిష్యత్తులో అకుటుంబానికి అండగా నిలుస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్,కోటాయ్య,శీను తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాగ్ మార్చ్ ను జెండా ఊపి ప్రారంభించిన పోలీస్ కమిషనర్ అనురాధ

**● శాంతి భద్రతల పరిరక్షణ ● ప్రజలకు భరోసా కల్పించడం ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశం**
**● ప్రజల ధన,మాన, ప్రాణ, రక్షణ ధ్యేయంగా విధుల నిర్వహణ**







సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు , మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ముఖ్య ఉద్దేశం. తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి గురువారం రోజున జిల్లాకు రావడం జరిగింది.పోలీస్ కమిషనర్ అనురాధ జిల్లా కేంద్రంలో ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఏరియా అవగాహన గురించి మరియు భౌగోళిక పరిస్థితుల గురించి తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ఈ నెల 20 న హుస్నాబాద్ పట్టణంలో, 21 నాడు గజ్వేల్ పట్టణంలో, 22 నాడు కొమురవెల్లి మండల కేంద్రంలో మరియు టెంపుల్ ఆవరణలో, 23 నాడు దుబ్బాక పట్టణంలో, 24 నాడు సిద్దిపేట పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం ఉంటుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్, కోమటి చెరువు, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల తో పాటు ముఖ్యమైన ప్రదేశాలను సందర్శిస్తారనీ తెలిపారు. ఈ నెల 19 న నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా మెదక్ రోడ్ ఇక్బాల్ మీనార్, మోహింపుర, బారా ఇమామ్ ఎక్స్ రోడ్, సుభాష్ రోడ్, రేణుక నగర్, దోబిగల్లి, నెహ్రూ పార్క్, నర్సాపూర్ ఎక్స్ రోడ్, అంబేద్కర్ నగర్, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్డు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టి.పి. బగేల్, సిద్దిపేట ఏసీపీ మధు, ఆర్ఏఎఫ్ ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మరియు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మంది పోలీస్ సిబ్బంది 150 పోలీస్ అధికారులు సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి : జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులకు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో, అన్ని ఆరోగ్య కార్యక్రమాల పైన సేవల, పని తీరు పైన గురువారం రోజున జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది,గ్రామీణ ప్రాంతాలలో అందత్వ నివారణ కొరకు శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ లో పనిచేస్తుందని జిల్లాలో అందత్వ నివారణ కోసం చేపట్టే కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని 26 మండలాలలో శంకర ఐ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరుగుతుందని సుమారు 3వేల 750 మంది క్యాట్రాక్ట్ సర్జరీ లు అవసరం ఉన్నాయని, ప్రతి మండలంలో వీరందరికీ సర్జరీలు అందించాలని దీనికోసం కోసం క్యాంపుల నిర్వహణ తదితర ఏర్పాట్లు చేయనున్నట్టు ప్రతి గురువారం మండలంలో ఒక ప్రాంతంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలోని వైద్య అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఓపి /ఐపి సంఖ్య పెంచాలనీ, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చేపడుతున్న, కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు 100% టీకాలు అందే విధంగా చూడాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 85% ఓపి ఉందని, 70 శాతం గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దృష్టి సారించి మరింత ఓపిని పెంచాలని సూచించారు. సంజీవనిలో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వెనకబడి ఉన్నాయని వాటి పైన దృష్టి సారించాలని ఆదేశించారు. మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా తల్లి బిడ్డల పైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించి సేవలు అందించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, ఆరోగ్య మహిళా క్లినిక్ల ద్వారా ప్రతి మంగళవారం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు . సమయపాలన పాటించాలని, పాటించని వారి పైన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నారాయణరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆనంద్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రీ కళ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులు, ఏ ఎస్ ఓ,డి ఎస్ ఓ లు పాల్గొన్నారు.





## ఓపెన్ డ్రైనే పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ అశోక్ నగర్,జ్యోతి నగర్ మధ్య భాగంలో సుమారు 1.00 కోట్లతో నిర్మిస్తున్న ఓపెన్ డ్రైన్ పనులు చివరిదశలో ఉండడంతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్,ఏఈ ప్రభు తో కలిసి పర్యటించిన స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .నూతన ఓపెన్ డ్రైన్ పాత డ్రైన్ లో కలపడానికి పలు సమస్యలు ఉన్నాయి అని పర్యటనలో తెలియడంతో,అధికారులతో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించాలి అని,డ్రైన్ కనెక్టివిటీ సరిగా ఉండాలి అని,మరల వర్ష కలం కాలనీ చాల ఇబ్బంది పడాల్సి వస్తుంది అని కార్పొరేటర్ అధికారులకు హెచ్చరించారు.అలాగే త్వరలోనే ఓపెన్ డ్రైన్ వేసిన ప్రదేశంలో సీసీ రోడ్ వేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.పక్కన ఉన్న రెండు బస్తీలలో కూడా రోడ్ వేయించి వర్షపు నీరు ఆగకుండా చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.వారితో కాలనీ అధ్యక్షులు శేష రెడ్డి,ఖలీమ్,ప్రమోద్ గౌడ్,పవన్,పాండు రంగా చారి,సాంబశివరావు,శేఖర్,శివ గౌడ్,నిషాద్,మహేష్,ఖాజా తదితరులు.

## ఢిల్లీలో చేంజ్ మేకర్ అవార్డును అందుకున్న మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి




తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కమిషనర్ కు డాక్టర్ సునీత నరైను చేతుల మీదుగా అందుకున్న కమిషనర్ గణేష్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించినందుకు స్వచ్ఛ భారత్ మిషన్ విభాగంలో స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శనను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించి నందుకుగాను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచి నందుకు గాను మున్సిపాలిటీలకు ఎంఓహెచ్ యుఏ సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19న సిల్వర్ హౌక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ డా. సునీత నరైన్ సి ఎస్ ఈ డైరెక్టర్ చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డును తూప్రాన్ పురపాలక సంఘ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆయన తోపాటు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు పాల్గొని అవార్డును అందుకున్నారు.

### పేద కుటుంబానికి అండగా నిలిచిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో మల్లన్న బస్తిలో నివసించే బీహార్ రాష్ట్రానికి చెందిన అరుణ్ కుమార్ గత ఐదు సంవత్సరాలు క్రితం వలస వచ్చి పారిశ్రామిక వాడలో ఉపాధి పొందుతూ కుటుంబంతో సహా జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం ప్రమాదవశాత్తు బాత్ రూమ్ వద్ద కాలుజారి పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి వైద్య ఖర్చులకు 50 వేల రూపాయల వరకు అవుతాయన్నారు. దీంతో పేద కుటుంబం చేసేదేమీ లేక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. దీంతో సరైన చికిత్స అందక అరుణ్ కుమార్ (25) మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సంఘ సేవకులు బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలు నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి పెద్ద మనసు చాటుకున్నాడు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులందరికీ ఐడెంటి కార్డులు, ఈపీఎఫ్ ఖాతా నెంబర్లు నెలలోపు ఇవ్వాలి

- సఫై కార్మికుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి: సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేష్
- జాతీయ కర్మ చారి కమిషన్ చైర్మన్‌కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ





సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలోని సఫై కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జాతీయ కర్మ చారి కమిషన్ చైర్మన్ ఎం .వెంకటేష్ జి అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరము లో గురువారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిల్లాలోని సఫాయి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా సఫై కార్మికులకు ప్రభుత్వ పథకాలను అమలు చేసి వారి కుటుంబ సభ్యులకు స్వయం ఉపాధి పథకాల ద్వారా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించాలని సఫాయి కమిషన్ చైర్మన్ అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపల్ సఫాయి కార్మికులకు నెల రోజుల్లోగా ఐడెంటి కార్డులు ఈపీఎఫ్ ఖాతా నెంబర్లు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. కార్మికులకు సేఫ్టీ కిట్స్ ,మాస్కులు ,సబ్బులు, ఆయిల్ ,షూ, గ్లౌజులు, యూనిఫామ్ తదితర సామాగ్రిని నిబంధనలకు అనుగుణంగా అందించాలని అధికారులకు సూచించారు. సఫాయి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 01124648924 కు ఫిర్యాదు చేసి తమ సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకొని పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా సఫాయి కమిషన్ చైర్మన్ సూచించారు. సఫై కార్మికులు అపరిశుభ్ర వాతావరణంలో పని చేస్తున్నందున సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య చికిత్సలు అందేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కమిషన్ చైర్మన్ ఆదేశించారు. సఫాయి కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ఆరు వారికి అందేలా అధికారులు చర్యలు



చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లో ఆసుపత్రిలో లో వారిని నియమించి వారికి ఉపాధి లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కార్మికుల కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రధానమంత్రి బీమా యోజన పథకంపై సఫై కార్మికులకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు ఈ బీమాలో చేరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేష్ జి ,కి ఐబీ వద్ద జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , జిల్లా ఎస్పీ రూపేష్ పులగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ ఎస్పీ సంజీవరావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజారాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు, శాఖల అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెనూ ప్రకారం భోజనం వండాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- ఆహారంలో నాణ్యత తగ్గితే తగ్గితే... కఠిన చర్యలు తప్పవు
- విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ మల్లూరు క్రాంతి
- వంటలపై కలెక్టర్ సంతృప్తి
- మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్.

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి:- ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా భోజనాలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం జోగిపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా రుచిగా , క్వాలిటీగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం జోగిపేటలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను ఆమె అకస్మీకంగా తనిఖీ చేసి, విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి, నాణ్యత





పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ రోజు మాదిరిగానే ప్రతి రోజు విద్యార్థులకు భోజనం ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలతో పాటు వంట గదిని, వంటకు ఉపయోగించుకునే సామాగ్రీని, పప్పు దినుసులు, బియ్యం, వంట నూనేలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య వివరాలను ప్రిన్సిపాల్ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి పాఠశాలలోని వసతులు, విద్యాబోధన విషయాలను, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో ఏ మాత్రం క్వాలిటీ తగ్గించినా ఊరుకునేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. హస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం మెనూలో కొన్ని మార్పులను చేసిందన్నారు. ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన మోనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్, కేర్ టేకర్ లు భోజనం వండే సమయంలో, విద్యార్థులు భోజనం చేసే టైంలో కిచెన్ షెడ్యూల్ డైనింగ్ హాల్లో ఉండాలన్నారు. వంట చేస్తున్న సందర్భంలో హేడ్ క్యాప్ను ధరించాలని, వడ్డించే సమయంలో చేతులకు గ్లౌస్లు వేసుకొవాలని, ఇలా అన్ని సందర్బాల్లో శుభ్రతను పాటించాలని కలెక్టర్ వసతిగృహం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, మండల ప్రత్యేకాధికారి గీత ఎంపీడీవో రాజేష్, ఎంఈవో కృష్ణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: బ్యాంకు రుణాలను మహిళా సంఘాల సభ్యులు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఐకెపిఏపీ గోపాల్ అన్నారు గురువారం స్థానిక శ్రీ శక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రుణాలను సక్రమంగా చెల్లించాలని స్త్రీ నిధులను రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు కార్యక్రమంలో ఐకెపి సీసీలు పాల్గొన్నారు

# సీఎంఆర్ చెక్కును అందజేసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్: భారతి నగర్ నగర్ డివిజన్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కు ను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అందచేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామన్నారు.ఈ సందర్భంగా ఏం. ఐ .జి కాలనీ కి చెందిన రాకేష్ రెడ్డి కు 16000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్ ను అందచేశారు.ఈ చెక్కులు హైదరాబాద్ శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ వారి సహకారంతో రావడం జరిగింది అని కార్పొరేటర్ గారు అన్నారు.

# మాంగోల్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ బి.సత్తయ్య





కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని మంగోల్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు.విద్యార్థుల అభ్యసన సమర్థ్యాన్ని పరిశీలించి, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను కోరారు.అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫార్మేట్స్ అసెస్మెంట్ 3 పరీక్షలు పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు మధ్యాహ్న నాణ్యతతో కూడిన భోజనం అందించాలని కార్మికులకు తెలిపారు.

# అభివృద్ధికి నోచుకోని కుతుబ్షాయిపేట

కొండాపూర్ మేజర్ న్యూస్:మల్కాపూర్ మధిర గ్రామం కుతుబ్షాయిపేట ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఆ గ్రామానికి వెళ్లడానికి కనీసం రోడ్ సౌకర్యం కూడా లేదు గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ వేయలేరు కొండాపూర్ మండలానికి మేజర్ గ్రామం మల్కాపూర్ జిల్లా కేంద్రానికి కలెక్టర్ ఆఫీస్ కు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే కుతుబ్షాయి పేట కలదు మల్కాపూర్ గ్రామం నుండి ఆ గ్రామం వెళ్లడానికి మట్టి రోడ్డు గుంతల మయంగా మారిపోయింది వర్షాకాలంలో మట్టి రోడ్లు పాడై రాకపోకలు కొనసాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి మల్కాపూర్ పెద్ద చెరువు పక్కనే కుతుబ్షాయి పేట కలదు మల్కాపూర్ చెరువును టూరిజం గా అభివృద్ధి చేస్తే ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు మధిర గ్రామంలో ఒకే ఒక వార్డ్ మెంబర్ ఉండడంతో గ్రామంలో ఓటు బ్యాంకు లేకపోవడంతో ప్రజాప్రతినిధులు ఎవరు ఆ గ్రామాన్ని పట్టించుకోవడంలేదని విమర్శలు కూడా ఉన్నాయి గ్రామంలో ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి స్కూల్ మాత్రమే ఉన్నాయి ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉండటంవల్ల అక్కడ చదువుకుంటున్న పిల్లలు మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదువుకుంటున్నారు అంగన్వాడి సెంటర్ కు కూడా సొంత భవనం లేదు సుమారు 60 కుటుంబాలు 250 మంది జనాభా కలిగిన



మల్కాపూర్ మధిర గ్రామమైన కుతుబ్షాయిపేట ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ సత్యనారాయణ తెలిపారు స్కూల్ భవనం శిథిలావస్థకు వెళ్లిందని గ్రామానికి రోడ్డు లేదని అంగన్వాడి సెంటర్ పక్క భవనం కావాలని గ్రామానికి వెంటనే బిటి రోడ్డు వేయాలని ప్రజాప్రతినిలకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న ఎవరు పట్టించుకోలేదని తమ గ్రామం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని ఇప్పటికైనా ప్రజాప్రతితులు అధికారులు తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సత్యనారాయణ కోరారు.

# మహిళలు లైంగిక వేధింపులపై ధైర్యంగా పోరాడాలి

### -ఎలాంటి సమస్య ఉన్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ని ఆశ్రయించాలి

### -లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా సెక్రెటరీ స్వాతి రెడ్డి




సిద్ధిపేటరూరల్,మేజర్ న్యూస్: మహిళలు లైంగిక వేధింపులపై ధైర్యంగా పోరాడాలని, ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశం ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసే చోట అనేకమంది లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారని, వాటిపై ధైర్యంగా పోరాడాలని సూచించారు. ఆడవారికి ఎవరు ఇబ్బందులు కలిగించిన పుట్టినిల్లు అయినా, మెట్టినిల్లు అయినా, గృహహింస ఎక్కడ జరిగిన కేసు వేయవచ్చని, అది క్రిమినల్ కేసుగా నమోదు అవుతుందని అన్నారు. పని కోసం వెళ్లిన ప్రాంతంలో కూడా అనేకమంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎవరికైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆశ్రయించాలని సూచించారు. తాము కౌన్సిలింగ్ నిర్వహించి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అప్పటికీ న్యాయం జరగనప్పుడు సరైన న్యాయ సలహాలు



అందిస్తామని, 15100 నెంబర్ కు ఫోన్ చేసి కావాల్సిన న్యాయ సలహాలు సూచనలు పొందవచ్చు అన్నారు. ఆడవారికి పూర్తిగా ఆ సేవలు ఉచితమని, వేరే వాళ్లకు మాత్రం నిబంధనలు పాటిస్తూ సలహాలు అందిస్తామన్నారు. మహిళలు తమ హక్కుల కోసం పోరాడితేనే తమ వంతుగా తాము సహాయం అందిస్తామని సూచించారు. సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం ఇవ్వాలని, అన్నివేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను,రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, పుల్లూరు గ్రామ స్పెషల్ ఆఫీసర్ మల్లేశం, పంచాయతీ సెక్రెటరీ గౌస్, రూరల్ పోలీస్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం పంటలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి మల్లేశం



మిరుదొడ్డి , మేజర్ న్యూస్: మండల పరిధిలోని చెప్యాల గ్రామ పరిధిలో వున్న ఆయిల్ పామ్ పంటలను గురువారం రోజున మండల వ్యవసాయ అధికారి మల్లేశం సందర్శించించారు. నాలుగవ సంవత్సరం లో ఉన్న తోటలలో ఆయిల్ పామ్ గెలలు పండడం ప్రారంభం అయింది. వాటికి సంబందించిన ఎరువుల యాజమాన్యం తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే బి సి రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, 80 % జనరల్ కేటగిరీ రైతులకు డ్రిప్ మరియు మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుందన్నారు. మొక్క 32 నేలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగిస్తే చెట్టు యొక్క మాను (మొదలు భాగం) బాగా ఊరుతుందన్నారు. 36 నెలల వయసు లో గెలల బరువు బాగా వస్తుందన్నారు. ఎకరానికి నికరంగా 4-6 సంవత్సరాల వయసున్న మొక్కలు 6 టన్నుల దిగుబడి మరియు 6-10 సంవత్సరాలున్న మొక్కలు 8-10 టన్నుల పామాయిల్ దిగుబడిని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత ఆయిల్ పాములో కోకో పంట కూడా వేసుకోవచ్చునని అన్నారు. అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చు తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. మార్కెటింగ్ లో భాగంగా రైతులకు మన మండలం లో చెప్యాలలో కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గేలలు ఫ్యాక్టరీ కి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుందన్నారు. 2025 జూన్ నాటికి నంగునూరు లో మండలంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 11 వేలాఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందన్నారు. మిరుదొడ్డి మండలం లో 267 ఎకరాలు సాగులో ఉందన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చునని మొక్కజొన్న వేరుసెనగ పప్పు ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చు అని రైతులకు వివరించారు. తెలిపిన లాభలను దృష్టిలో ఉంచుకుని వర్షాకాలం లో వరి పంట కోసిన రైతులు యాసంగి లో ఆయిల్ పామ్ పంట సాగుచేయడానికి ముందుకు రావలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి రమేష్ ,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ తరలి వెళ్లిన గొల్ల కురుమలు



మద్దూర్/మేజర్ న్యూస్: హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మద్దూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుండి గొల్ల కురుమలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండవ విడత గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టాలని గొర్రెల మేకల పెంపకం దార్ల సమస్యలు పరిష్కరించాలని ఇందిరాపార్క్ వద్ద శాంతియుత ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి పోలీస్ నిర్బంధాలను తట్టుకొని మండలం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఇరుమల్ల ప్రశాంత్, నాయకులు అల్ల మల్లయ్య, ఇరుమల్ల ఐలయ్య, కుమార్ కిష్టయ్య పరశురాం, బియ్య శ్రీరాములు, మహేష్ కర్ణాకర్, శ్రీకాంత్, శ్రీశైలం, ఓజయ్య, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం



దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ం అక్బర్ పేట / భూంపల్లి, మేజర్ న్యూస్: మండల కేంద్రము లో గురువారం రోజున ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఇంటింటికి వెళ్లి ఇండ్లు లేని వారి వివరాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అనవసరపు రాద్ధాంతాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలోగామ పంచాయతీ సెక్రెటరీ వంశీ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బాల్తే వెంకటేశం, కూతురి చందు, తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర బచ్చల గణేష్ ఉపాధ్యక్షులు పండుగ వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఇంటింటికి సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కే తిరుపతి, ఆరే లక్ష్మి వెంకటనారాయణ, చల్ల స్వరూప నర్సిరెడ్డి, బొడిగె బాబు, మేకల సల్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం : కేంద్ర సఫాయి కర్మ చారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు లంబాడి నరసింహ నవంబర్ 11వ తేదీన ప్రమాదవశాత్తు విధులు నిర్వహిస్తూ మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఈ మేరకు కుటుంబానికి జరిగిన నష్టానికి కేంద్ర సఫాయి కర్మచార కమిషన్ గురువారం జిల్లా కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విచారణ జరిగిందని బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు తెలిపారు. ఈ విచారణలో మృతుడి కుటుంబ సభ్యులు, మున్సిపల్, పోలీసు అధికారులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్, సూచన మేరకు డబుల్ బెడ్ రూమ్, కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చేందుకు తీర్మానం చేసిన విషయాన్ని విచారణలో తెలిపారు. అదేవిధంగా మృతుడికి అందించాల్సిన బెనిఫిట్ లు ఈఎస్ఐ , పిఎఫ్ లు ఫోరెన్సిక్ రిపోర్ట్ అనంతరం అందించడం జరుగుతుందన్నారు. ఈపీఎఫ్ 2,700 రూపాయలు, ఈఎస్ఐ 14,800 ప్రతినెల పెన్షన్ రూపంలో కుటుంబానికి అందిస్తామన్నారు. ఈఎస్ఐ ద్వారా 700 రూపాయలు చొప్పున కుటుంబంలో ఇద్దరు పిల్లలకు కల్పిస్తామన్నారు. మృతుడి కుటుంబానికి ఈపీఎఫ్ 2 లక్షల 50,000 వేలు , ఈఎస్ఐ 7 లక్షలను త్వరలో అందించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.కేంద్ర సఫాయి కమిషన్ తరఫున కుటుంబానికి 30 లక్షల ప్రమాద భీమా రూపంలో మంజూరు చేస్తామని కేంద్ర సఫాయి కర్మచార కమిషన్ పేర్కొన్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో నర్సింలు, జిల్లా అడిషనల్ ఎస్పీ, సీఐ మూల రవీందర్ రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చేర్యాలను రెవిన్యూ డివిజన్ చేయాలని తహసిల్దార్ కు వినతి



మద్దూర్/మేజర్ న్యూస్ : చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని మద్దూరు మండలంలోని వల్లంపట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల ప్రకాశం ఆధ్వర్యంలో గురువారం మద్దూర్ తహసిల్దార్ ఏజి రహీం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల విభజన లో భాగంగా మద్దూరు చేర్యాల ఉమ్మడి మండలాలను సిద్దిపేట జిల్లాలో కలపడం ద్వారా ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉమ్మడి మండలాల నుండి నూతనంగా కొమరవెల్లి దూల్మిట్ట మండలాలను ఏర్పాటు చేసిందన్నారు. దీంతో నాలుగు మండలాల ప్రజలు వివిధ పనులపై హుస్నాబాద్ సిద్దిపేట గజ్వేల్ రెవిన్యూ డివిజన్లకు వెళ్లి పనులు చేసుకోవాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మద్దూరు దూల్మిట్ట కొమురవెల్లి మండలాలతో చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండెగోని మల్లేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నారదాసు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు రవీందర్, ఆలేటి లింగం, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్పామ్ పంటపై రైతులకు అవగాహన సదస్సు

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం ముస్త్యాల రైతు వేదికలో ఆయిల్పామ్ పంటపై ఉద్యానవన సబ్సిడీపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది దీనికి చేర్యాల కొమరవెల్లి మండల రైతులు హాజరయ్యారు . రైతులకు సబ్సిడీ వివరాలు అనగా 2010 రూపాయలు ఎకరానికి అంతర పంటల కింద సంవత్సరానికి ఇవ్వడంలేదని. ,డ్రిప్పు ఎస్సీ ఎస్టీలకు 100% ,బీసీ %స్త్రవఅవత్షుశ్రీ% కి ఐదెకరాల పై రైతులకు 80 శాతం, ఐదెకరాల లోపు రైతులకు 90 శాతం సబ్సిడీతో ఇవ్వడంజరుగుతుంది.మొక్కలకు రైతు తన వంతు 20 రూపాయలు కట్టడం జరుగుతుంది 200 రూపాయల గాను .దీనితోపాటు అంతర పంటల సాగు లాభాలు, అప్లికేషన్ విధానం ,తదితర విషయాలపై అవగాహన ఇవ్వడం జరిగింది. దీనికి మండల ఉద్యాన శాఖ అధికారిని కౌసల్య కొమరవెల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట్రావమ్మ చేర్యాల మండల



వ్యవసాయాధికారి బోగేష్ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన మరియు వ్యవసాయ విస్తరణ హాజరు కావడం జరిగింది.

## బుక్ ఫేయిర్ ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లాలోని గ్రంథాలయాలను మోడల్ గ్రంథాలయాలుగా మార్చే విధంగా చర్యలు :జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య**

పటాన్ చెరు మేజర్ న్యూస్...ఈనెల 19 నుంచి వచ్చేనెల 29 వరకు నగరంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బుక్ పేయిర్ ను సంగారెడ్డి జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య పేర్కొన్నారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని న్యూస్ పేపర్స్. పోటీ పరీక్షల పుస్తకాల ను పరిశీలించారు. గ్రంథాలయంలో బాత్ రూమ్, త్రాగునీళ్లు, తదితర సమస్యలతోపాటు సాయంత్రం లైబ్రరీ సమయం పెంచాలంటూ పాఠకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఏర్పాటు చేసిన బుక్ ఫెయిర్ డిసెంబర్ 19 నుండి జనవరి 29 వరకు నిర్వహిస్తారని, గురువారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ ఇందిరా పార్క్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుక్ ఫెయిర్ ను ప్రారంభిస్తున్నారని, అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు అదుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలను జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 20 గ్రంథాలయాలు ఉ న్నాయని, రోజువారీగా న్యూస్ పేపర్లు, నవలలు, విద్యార్థులకు సంబంధించినపస్తకాలు, వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే వారికోసం అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాయికోడ్ 50



లక్షలు, నారాయణఖేడ్ ఫస్ట్ ఫ్లోర్ 60 లక్షలు, ఆందోల్ ఫస్ట్ ఫ్లోర్ 60 లక్షలు లతో గ్రంథాలయాలను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు గ్రంథాలయం అభివృద్ధి గురించి జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యేతో చర్చిస్తామన్నారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను మోడల్ గ్రంథాలయాలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రతి గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాల తో పాటు అన్ని విధాలుగా మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక లైబ్రేరియన్ వెంకటరమణ, పాఠకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి జె పి బూత్ కమిటీలను ఏర్పాటు చేసిన దుబ్బాక పట్టణ అధ్యక్షులు బాసంగారి సుభాష్ రెడ్డి



దుబ్బాక అర్బ్. మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలో ని దుంపలపల్లి 50వ బూత్ అధ్యక్షులుగా ఎద్దు మహేష్ 51వ బూత్ అధ్యక్షులుగా తొగుట త్రినేష్ లను ఎన్నుకోవడం జరిగిందని దుబ్బాక పట్టణ బి జె పి అధ్యక్షులు బాసంగారి సుభాష్ రెడ్డి అన్నారు. సంస్థాగతంలో భాగంగా ప్రతి బూతులో బలోపేతం కావాలని భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు నాయకత్వంలో దుబ్బాక మున్సిపాలిటీ లో బీజేపీ జెండా ఎగిరే వరకు కార్యకర్తలు కష్ట పడాలని అన్నారు... ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్చార్జి తోగుట రవీందర్ ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీకాంత్ యాదవ తంగళ్ళపల్లి నాగరాజు చారి బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## హలో మాల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనికి వెళుతున్న వారిని ముఃందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు



దుబ్బాక అర్బ్ మేజర్ న్యూస్: జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనికి హైదరాబాద్ బయలుదేరుతున్న మాలలని ముందస్తుగా హలో మాల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ఆలోచన వీడని యెడల డిసెంబర్ 1న జరిగిన. మహా సింహ గర్జన లాగానే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరుగుతుందని. జంకిన ప్రభుత్వం తెల్లవారు జాము నాలుగు గంటల నుండే అక్రమా అరెస్టులకు పాల్పడడం జరిగిందన్నారు. వర్గీకరణ విషయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకొని ఎడల ఉద్యమం మరింత తీవ్రతం చేస్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తున్నాం. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి జిల్లా నాయకులు ధర్మారం బుచ్చయ్య చంద్ర సాగర్ కూతురు కుమారస్వామి నియోజకవర్గ కన్వీనర్ జీడిపల్లి లక్ష్మణ్ జీడిపల్లి రమేష్ బోరెం రాజేశ్వర్ కమటం సామి చౌడం జీవన్ కమటం స్వామిలను. ముందస్తు అరెస్టు అక్బర్ పేట భూంపల్లి స్టేషన్లో అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



దుబ్బాక అర్బ్ / అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండలంలోని అక్బర్ పేట మండల కేంద్రము లో ఇల్లు లేని వారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్నా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సర్వే చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వంశీ కుమార్ మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బాల్తే వెంకటేశం కూతురి చందు తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో అంగన్వాడీ లు కీలకం

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- ఉత్సాహ పూరిత వాతావరణం లో అంగన్వాడీ ఉపాధ్యాయుల మేళ.
- అంగన్వాడి ఉపాధ్యాయులు తమ బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేర్చాలి.
- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీల పాత్ర కీలకం.



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి:-చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం అందోల్ శివారులోని, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాట పాట సాంస్కృతిక పరిజ్ఞానం వంటి అంశాలపై లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా స్థాయి అంగన్వాడీ ఉపాధ్యాయుల మేళాను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారి ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారుల మీద వికాసానికి అంగన్వాడి కేంద్రాలు దోహద పడతాయన్నారు. చిన్న వయసు నుంచి పిల్లలకి అందించాల్సిన ప్రాథమిక విద్యా క్రమశిక్షణ ఆహారం ఆరోగ్యం వంటి అంశాలు పిల్లలు ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయన్నారు. అక్షర జ్ఞానం న్యూమరికల్ డెవలప్మెంట్ ను అంగన్వాడి ఉపాధ్యాయులు తమ బాధ్యతగా



చిత్తశుద్ధితో నెరవేరిస్తే పిల్లల వికాసానికి ఎంతగానో తోడ్పడిన వారు అవుతారన్నారు. ప్రాథమిక విద్యకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలలో అమలు చేయాల్సిన కార్యక్రమాల పటిష్టతపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్వాడీలు కీలకంగా పని చేస్తున్నారన్నారు. ఈనెల ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ పరంగా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడికి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారికి విద్యా సాంకేతిక శాస్త్రీయ పద్ధతులు పిల్లల మానసిక స్థితిగతులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకొని వారిని తీర్చిదిద్దడానికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ఉపాధ్యాయులకు పిల్లల అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వివరణాత్మక అవగాహన కల్పించారు ముఖ్యంగా పిల్లల మానసిక వికాసం ఆహారపు అలవాట్లు ఆర్థిక పరిస్థితులు క్రీడల ప్రాధాన్యత శిక్షణ పద్ధతులు వంటి అంశాలు పై అవగాహన కల్పించారు. చిన్నారుల భౌతిక శారీరక



మానసిక అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాల్లో ఎలాంటి మార్పులు తీసుకురావాలి తద్వారా ఆరోగ్యవంత సమాజం నిర్మాణంలో అంగన్వాడీల పాత్ర పై టీచర్ లకు మార్గదర్శనం చేశారు. ఉపాధ్యాయులు తమ ముందున్న సమాలను సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి చర్చ జరిగింది చిన్నారులకు సమచితమైన విద్యను అందించడానికి అవసరమైన వనరుల సాధన ఉపాధ్యాయుల పాత్ర మరింత ప్రాముఖ్యంగా ఎలా చేయాలో అంశాలను ప్రస్తావించారు. ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ సమీకృత దృష్టికి తీసుకురావాలని అందరూ సమిష్టిగా పనిచేయడం ద్వారా పిల్లల అభివృద్ధిని సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ లలిత కుమారి, ఆర్డిఓ పాండు తాసిల్దార్ విష్ణు సాగర్, జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సిడిపివోలు సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

- ఈనెల 22 తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మెదక్ కేథడ్రల్ చర్చ్ సందర్శన. కుల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల లో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదక్ పట్టణంలో, ఈనెల 22వ తారీఖున ఆదివారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన కుల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల లో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొంటున్న నేపథ్యంలో మెదక్ కేథడ్రల్ చర్చ్ లోని ముందస్తు ఏర్పాట్ల కోసం మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, చర్చ్ ప్రెసిడెంట్ శాంతయ్య, సెక్రెటరీ బోని తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్,, పార్కింగ్, చర్చి ఆవరణలో ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చి నిర్వాహకులు,



అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మెదక్ పట్టణంలో మెదక్ కేథడ్రల్ చర్చ్ ఈనెల 25వ తారీకు వరకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉత్సవాలు నిర్వహించడంలో భాగంగా ఉన్నతాధికారులు తాకిడి మెదక్ జిల్లాలో ఉంటుందని, తెలిపారు. ముందస్తుగా ఈనెల 22వ తారీఖున ఆదివారం గవర్నర్ గారి పర్యటన చర్చి సందర్శిస్తారని, అనంతరం కుల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల లో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొంటున్న నేపథ్యంలో ఏర్పాట్లలో లోటుపాట్లు కలగకుండా చర్యలు చేపట్టామన్నారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌నీ కలెక్టర్ ఆకస్మిక పరిశీలన :విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పగడ్బందీగా చర్యలు



కొల్చారం మేజర్ న్యూస్: విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మరియు కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, విద్యార్థుల మెనూ, డైనింగ్ హాల్ డార్మెంటరీ, స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులు కలిగించి ఉత్తమ విద్యా బోధన అందించాలని, నూతన మెనూ సక్రమంగా అమలు చేయాలని, మెనూ తయారు చేసే విధానంలో నైపుణ్యత సంపాదించుకునేలా వంట మాస్టర్లకు అవగాహన అవసరమని చెప్పారు. వంట వండడం వడ్డించడం అనే విధానాలు మార్పులు కనపడాలన్నారు మెనూ అమలపరిచే విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు విద్యార్థినిలుఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీ తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలను కష్టపడి చదివి

### ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు పొందాలని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో గురువారం పదవ తరగతి చదివే విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించినప్పుడు తల్లిదండ్రులకు సంతోషం కలుగుతుంది, అత్యధిక మార్కులు సాధించాలని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తెలిపారు మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను ఏం చేయాలని కష్టపడి చదివి ఉన్నత స్థానాలలో ఉద్యోగాలు పొందాలని అన్నారు నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తనిఖీలో భాగంగా పాఠశాల భౌతిక సౌకర్యాలు, విద్యార్థుల హాజరు, పాఠశాల నిర్వహణ విధానం, తరగతి గదుల పరిస్థితి, విద్యా బోధన ప్రమాణాలు, పరిసరాల పరిసర పరిశుభ్రతను ఆర్డిఓ జయచంద్ర రెడ్డి పరిశీలించారు.

## జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన కొల్చారం ఖోఖో జట్టు



కొల్చారంమేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో సీఎం కప్ పోటీలలో భాగంగా జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో బుధవారం జిల్లాస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ఖోఖో జట్టు ద్వితీయ స్థానం సాధించిందినట్లు కొల్చారం పిఈటి ప్రతాప్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి స్థానం కోరకు తీవ్రంగా శ్రమించిన ఆటగాళ్లు తృతిలో మొదటి స్థానాన్ని చేజార్చుకుని, రెండవ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించిన ఆటగాళ్లను గ్రామస్తులు అభినందించారు. కాగా శివంపేట జట్టు మొదటి స్థానం సాధించారు. కార్యక్రమంలో పిఈటి ప్రతాప్ సింగ్ తో పాటు జట్టు కెప్టెన్ సుమంత్, వైస్ కెప్టెన్ రామకృష్ణ, ఇతర ఆటగాళ్లు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- త్వరలో కొత్త భవనంలోకి గ్రంథాలయం మార్పు - గ్రంథాలయ సొంత భవనాన్ని పరిశీలించిన సుహాసిని రెడ్డి - మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గ్రంథాలయాల సంస్థ మెదక్ జిల్లా చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. కౌడిపల్లి మండల కేంద్రం లో గల శాఖ గ్రంథాలయాన్ని గురువారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌడిపల్లి శాఖ గ్రంథాలయం అతి త్వరలో గ్రంథాలయం సొంత భవనంలోకి మారుస్తానని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గ్రంథాలయ సొంత భవనంలో కొనసాగుతున్న పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ప్రస్తుతం గ్రంథాలయ భవనం శిథిలావస్థ స్థితికి చేరుకుందని సొంత గ్రంథాలయ భవనంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం కొనసాగుతుందని సబ్ డివిజన్ కార్యాలయం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మరో రెండు పాత భవనాలను సుహాసిని రెడ్డి పరిశీలించారు. త్వరలో ఆ శాఖకు మరొక భవనం కేటాయించిన తర్వాత ఆ కార్యాలయంలో గ్రంథాలయం ఏర్పాటు అన్ని హంగులతో అందరికీ సౌకర్యవంతంగా ఉండేటట్లు చేస్తానని అన్నారు .తన హయాంలో అన్ని గ్రంథాలయాలను అన్ని సౌకర్యాలతో పాఠకులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రంథాలయ లభివృద్ధికి సంబంధిత విషయాలు మంత్రి తో చర్చించి మరిన్ని నిధులు జిల్లాకు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కౌడ శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా ,మాజీ సర్పంచులు శివ ఆంజనేయులు ,నర్సింగ్ రావు నాయకులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందివ్వాలి : జిల్లా అదనపు కలెక్టరు అబ్దుల్ హమీద్




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా ప్రజల ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ బ్యాంకర్లకు సూచించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల రుణాలను మంజూరు చేయడంలో బ్యాంకుల పనితీరు పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి లబ్ధిదారులకు నిర్దేశిత లక్ష్యం మేరకు చేరేలా స్వయం ఉపాధి రుణాలను సకాలంలో అందించాలన్నారు. కేంద్ర, రాష్టలకు సంభందించిన ప్రస్తుతం ఉన్న స్కింలతో పాటు నూతన స్కీమ్ ల స్వయం ఉపాధి రుణాలను ప్రాధాన్యతగా తీసుకుని అందించాలిన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర, వ్యాపార, ఎంఎస్ ఎంఇ ఋణాలను అందించాలని అన్నారు.స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ రుణాల లక్ష్యం 895.69 గాను 643 కోట్ల రుణాలను అందించామని మిగతా లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఆర్సెటి ఒక వరమని సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ఆర్ సెటి లో 10 నుండి 60 రోజుల వ్యవదితో వివిధ రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి రుణాలను కూడా అందించడం కూడా జరుగుతుందన్నారు. బ్యాంకర్ల వద్దకు వచ్చే గ్రామీణ నిరుద్యోగులకు ఆర్ సెటి గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి గణేష్, నాబార్డ్ ఏజిఎం నిఖిల్, ఆర్ సెటి డైరెక్టర్ రాజలింగం, వివిధ బ్యాంక్ ల ఆర్ఎంలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ వ్యతిరేకంగా మాల మహానాడు పిలుపు మేరకు అసెంబ్లీ

### - ముట్టడికి వెలుతున్న వారిని అరెస్టు చేసిన దుబ్బాక పోలీసులు



దుబ్బాక అర్సి. మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాల మహానాడు పిలుపుమేరకు గురువారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని దుబ్బాక అంబేద్కర్ సంఘం నుండి బయలుదేరిన అంబేద్కర్ సంఘం నాయకులను రాత్రి నుండి ముందస్తు అరెస్టు చేయడం జరిగిందనీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వలింగం అన్నారు.ఇది చాలా హేయమైన చర్యగా భావిస్తున్నామని ఈ భారత దేశంలో మాల మాదిగలకు ఒకే రకమైన రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బుధవారం రోజు పార్లమెంట్లో అవమానపరిచిన కేంద్రమంత్రి పై ఎలాంటి చర్యలు లేకుండా ఈ దేశ ప్రజలైనటువంటి మాలలు తమ హక్కుల కోసం పోరాటం చేస్తే ఈ అరెస్ట్ లేమి టో అర్థం కావడం లేదని వారు పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం మాలలపై చేస్తున్న కుట్రను తిప్పికొడతామని వారు పేర్కొన్నారు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులను సాధించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం సంగం సెక్రెటరీ ఆశ రాజశేఖర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ స్వామి తునికి సురేష్ మాడుగుల ఎల్లం పల్నాటి రాజు రెడ్డి మల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...:-ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు.ఆందోల్ మండలం సంగుపేట తోపాటు,చౌటుకూర్ మండలం కేంద్రం లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, వారికి సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు.ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట పిడి మెప్మా గీత,ఆర్డీవో పాండు, తాసిల్దార్ విష్ణు సాగర్ సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



### సంగారెడ్డి జిల్లాకు విచ్చేసిన సఫాయి కర్మచారిస్ జాతీయ కమిషన్ చైర్మన్ ఎం వెంకటేశం కలిసిన చంద్రశేఖర్



రామచంద్రపురం మేజర్ న్యూస్: జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మాచనూరి చంద్రశేఖర్ కాశపాగ ఇమ్మయ్య పుష్పగుచ్ఛం ఇచ్చి శానిటేషన్ వర్కర్ల సమస్యలు తెలుపుతూ ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బిసి వర్గాల వారు శానిటేషన్ లో పనిచేస్తున్నారు కావున వారికి కార్పొరేటు వైద్యం వారి పిల్లలకి కార్పొరేట్ విద్య అందించే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ , జిల్లా ఏఎస్పీ సంజీవ్ రావు గారు, సోషల్ వెల్ఫేర్ డీడీ జగదీష్ గారు ఆర్డీఓ వరీందర్ రెడ్డి , ట్రైనీ కలెక్టర్ యం ఆర్ ఓ మున్సిపల్ కమిషనర్ మరియు సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### తూప్రాన్ పోలీసులు ముందస్తుగా అరెస్టులు



తూప్రాన్ మేజర్ న్యూస్ : మాల మహానాడు ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లో భాగంగా తూప్రాన్ మాల మహానాడు ముఖ్య నాయకులు మామిడి వెంకటేష్ మున్సిపల్ కౌన్సిలర్ తూప్రాన్,సామల అశోక్ కుమార్ మాల మహానాడు స్టేట్ వైస్ ప్రెసిడెంట్,కొరబోయిన ప్రవీణ్ కుమార్, దొంతి రాజేశ్వర్,చిట్టిమిళ్ల అనిల్ కుమార్ లను తూప్రాన్ పోలీస్ స్టేషన్ నందు ముందస్తు అరెస్ట్ చేశారు,

### బాధిత కుటుంబానికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ నజీరుద్దీన్ కు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై వెన్నుపూసకు గాయం కాగా చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు మైనంపల్లి హనుమంతరావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజేందర్ గౌడ్,సామల మహేష్,రాజి రెడ్డి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు భోజనం ఇలానే ఉండాలి

**-నూతన మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి -మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**



అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ఈ రోజు మాదిరిగానే ప్రతి రోజు భోజనం రుచిగా, క్వాలిటీగా ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. గురువారం జోగిపేటలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను ఆమె అకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి, నాణ్యత పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలతో పాటు వంట గదిని, వంటకు ఉపయోగించుకునే సామాగ్రిని, పప్పు దినుసులు, బియ్యం, వంట నూనేలను ఆమె పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య వివరాలను ప్రిన్సిపాల్ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సరదగా ముచ్చటించిన ఆమె పాఠశాలలోని వసతులు, విద్యాబోధన విషయాలను, భోజనం నాణ్యతపై ఆరా తీశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో ఏ మాత్రం క్వాలిటీ తగ్గించినా ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. హస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం మెనూలో కొన్ని మార్పులను చేసిందన్నారు. ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన మోనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపల్, కేర్ టేకర్ లు భోజనం వండే సమయంలో, విద్యార్థులు భోజనం చేసే టైంలో కిచెన్ షెడ్యూల్ డైనింగ్ హాల్లో ఉండాలన్నారు. వంట చేస్తున్న సందర్బంలో హేడ్ క్యాప్పు ధరించాలని, వడ్డించే సమయంలో చేతులకు గ్లౌస్లు వేసుకొవాలని, ఇలా అన్ని సందర్భాల్లో శుభ్రతను పాటించాలని ఆమె సూచించారు. ఆమె వెంట ఆర్డీవో పాండు, మండల ప్రత్యేకాధికారి గీతా, ఎంపీడీవో రాజేష్, ఎంఈవో కృష్ణ, ఇంచార్జీ ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల మాటలు అర్ధరహితం : మాజీ జెడ్పిటిసి కులన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:కాంగ్రెస్ నాయకులు అర్ధరహితంగా మాట్లాడుతున్నారని మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి అన్నారు.గురువారం బొల్లారంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పూర్తిగా అర్ధరహితంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూడవ తేదీన బొల్లారం మున్సిపాలిటీకి మిషన్ భగీరథ తాగునీటి సరఫరా ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమానికి చైర్ పర్సన్ ను ఆహ్వానించగా శాశ్వత నీటి పరిష్కారం కాకుండా మరుసటి రోజు నుంచి తాగునీరు అందిస్తామంటేనే కార్యక్రమానికి వెళ్లి పాల్గొన్నట్లు తెలిపారు. బాధ్యతాయుత పదవిలో ఉన్న ముఖ్యమంత్రి శిలాఫలకాన్ని ప్రారంభించిన తర్వాత మళ్లీ ఎవరైనా శిలాఫలకాలు ప్రారంభిస్తారా అని సూటిగా ప్రశ్నించారు.హడావిడిగా శిలాఫలకాలు ఏర్పాటు చేసే వాళ్ళం కాదన్నారు. 24 సంవత్సరాల రాజకీయ కాలంలో ఎప్పుడూ కూడా ఉమ్మడి జిన్నారం మండలంలో శిలాఫలకాల ఏర్పాటు కోసం ఉబలాట పడింది లేదన్నారు. జడ్పిటిసిగా, ఎంపీపీ గా, మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రజాసేవ అభివృద్ధి కోసమే నిరంతరం పాటు పడ్డామన్నారు. కాంగ్రెస్ నాయకులకు రోజా బాల్ రెడ్డి పేరు తీసుకుండే రోజు గడవదేమో అన్నారు. వారు కూడా ఐదు సంవత్సరాల పాటు సర్పంచి పదవులు చేశారని ఈ విషయంపై అవగాహన లేకుండా మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రతి విషయాన్ని తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. ఇది కేవలం వారి అవగాహన రాహిత్యాన్ని వెల్లడిస్తుందని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వి. వేణు-పాల్ రెడ్డి , సాయికిరణ్ రెడ్డి , శ్రీకాంత్ యాదవ్ , సతీష్ , బీరప్ప యాదవ్ , నాయకులు జైపాల్ రెడ్డి , రత్నం , లక్ష్మీ నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో నాలుగు అవార్డులు పొందిన సిద్దిపేట మున్సిపాలిటీ

### చేంజ్ మేకర్స్ సదస్సులో పాల్గొన్న కమిషనర్ అశ్రిత్ కుమార్




సిద్దిపేట:మేజర్ న్యూస్: ఎస్ బి ఎమ్ 2.%ా%లో భాగంగా న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్%�d% ఎన్విరాన్మెంట్ వారు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ వారి సహకారంతో బి చేంజ్ మేకర్స్ కాన్క్లేవ్ సదస్సు నిర్వహించారు.ఆ సదస్సులో పాల్గొనుటకు ఉత్తమ పనులు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహించినటువంటి ఇరవై నాలుగు రాష్ట్రాల నుండి వంద మంది అధికారులకు ఆహ్వానం రాగా సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ కు ప్యానల్ డిస్కర్షన్ మెంబర్ గా అందిన ఆహ్వానం మేరకు గురువారం కార్యక్రమంలో పాల్గొన్నారు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్.సిద్దిపేట పట్టణం నాలుగు అవార్డులను పొందగా చేంజ్ మేకర్స్ 2022లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ది చేంజ్ మేకర్స్ కాన్క్లేవ్ అవార్డును కమిషనర్ అశ్రిత్ కుమార్,సానిటరీ ఇన్స్ పెక్టర్ వనితలు అందుకున్నారు.అనంతరం జాతీయ స్థాయి మార్పు తయారీదారుల సదస్సులో పాల్గొన్న కమిషనర్ అశ్రిత్ కుమార్ ని ప్యానల్ వారు పలు ప్రశ్నలు అడగగా వారు అడిగిన ప్రశ్నలకు సవివరంగా వివరించారు కమిషనర్ అశ్రిత్ కుమార్.సిద్దిపేట పట్టణంలో చెత్త సేకరణలో వంద శాతం విజయం సాధించడానికి ముఖ్య కారణం ప్రతిరోజు వార్డులలో మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడమేనని ప్రతిరోజు నిత్యం తమ ఇంట్లో వెలుపడే చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేయు విధానాన్ని అవగాహన కల్పించామని చెప్పారు.ఏ రకమైన చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేయాలో మొదటగా వారికి తెలపడం జరిగిందని అంతేకాకుండా వారంలో మంగళవారం శుక్రవారం పొడి చెత్తను అందజేయడం మిగతా రోజులలో తడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందజేయాలని అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ప్రజల గృహాల వద్దకు వెళ్లిన సమయంలో చెత్త డబ్బాలలోని చెత్తను వారి ముందే తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి మరీ అవగాహన కల్పించామని పట్టణంలోని 42,000 మందికి స్వచ్ఛ బడి ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించామని వివరించారు.ఇంట్లో వెలువబడే తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని సిద్దిపేట పట్టణంలోని స్వచ్ఛబడి ద్వారా సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని మహిళలకు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు త్వరితగతిన అర్థమయ్యే విధంగా ప్రొజెక్టర్ ద్వారా వివరించడమే కాకుండా స్వచ్ఛ బడిలో ఉన్నటువంటి సేంద్రియ ఎరువు కేంద్రంలో 42 రోజులపాటు ఎరువు ఎలా తయారవుతుందో వారికి ప్రతిరోజు వార్డులో కొంతమంది మహిళలను స్వచ్ఛ బడికి ఆహ్వానించి అవగాహన కల్పించి వారి ఇళ్లల్లోనే సేంద్రియ ఎరువు తయారు చేసుకొనేల ప్రోత్సహించడం జరిగిందన్నారు.ఇటీవల అక్టోబర్ నెలలో సిద్దిపేట పట్టణానికి 4 రోజుల పాటు 44 పురపాలక సంఘాల కమిషనర్లు అధికారులు సిద్దిపేట పట్టణాన్ని సందర్శించి కొన్ని వార్డులలో పర్యటిస్తూ ఇళ్లల్లో వెలువడిన చెత్తను ఏ విధంగా వేరు చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారన్నారు.పట్టణంలో 3,500 హొమ్ కంపోస్టింగ్ యూనిట్స్ ఉన్నాయన్నారు.అంతేకాకుండా పట్టణంలో రహదారుల వెంబడి వ్యర్థాలను సేకరించే వారిని గుర్తించి పట్టణంలో రహదారుల వెంబడి, బహిరంగ ప్రదేశాల్లో ఉన్నటువంటి పొడి చెత్తను వారి ద్వారా సేకరించి సిద్దిపేట పట్టణంలో ఉన్నటువంటి మౌలిక సదుపాయంలో భాగమైన %ణ=జజ% పొడి చెత్త సేకరణ కేంద్రంకి తరలించి వారికి ఉపాధి కల్పించడం ద్వారా పట్టణంలో బహిరంగ ప్రాంతాల్లో పొడి చెత్తను నిర్మూలించగలిగామన్నారు. సిద్దిపేట పట్టణ ప్రజాప్రతినిధులు, మె-ప్మా,మున్సిపల్ సిబ్బంది,పట్టణ ప్రజల సహకారంతో స్వచ్ఛ సిద్దిపేట దిశగా అడుగులు వేయగలిగామన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ విలేకరి కట్ట ప్రభాకర్ మాతృమూర్తి కట్ట లక్ష్మి గుండెపోటుతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,గురువారం కట్ట ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మారుతి, ముత్యం రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నసీరుద్దీన్,పంజా మహేందర్, లింగం గౌడ్,పల్లె రామచంద్ర గౌడ్,అమర సేనా రెడ్డి, కొమ్మాట సత్యనారాయణ, అబ్బారెడ్డి,రామచందర్ నాయక్,మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్, శ్రీకాంత్ గౌడ్ సామల రమేష్, మహేష్,శ్రీకాంత్ గౌడ్, లింగస్వామి, అందే స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టేల అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండలంలో తాళ్లపల్లి గ్రామానికి చెందిన పాలరైతూ గోపరీ యాదగిరి శారద కూతురు అఖిల వివాహానికి కరీంనగర్ పాల కేంద్రం ఆధ్వర్యంలో పూస్తే మట్టెలు కరీంనగర్ పాల డైరీ మేనేజర్ పడకంటీ సాయికుమార్ అసిటెంట్ మేనేజర్ ఎం రాజుగౌడు తెలిపారు ఈకార్యక్రమంలో ఏరియా సుపర్ వైజర్ బండి అరుణ్ గౌడ్ తాళ్ళపల్లి కరీంనగర్ డైరీ అధ్యక్షులు టేకులపల్లి సుజాత శ్రీనివాసరెడ్డి దోమకొండ డైరీ ఇన్చార్జి రమేష్ లింగంపేట డైరీ ఇన్చార్జి కృష్ణగౌడ్ కామారెడ్డి డైరీ ఇన్చార్జి తేజకుమర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలి

**డిఆర్డిఓ శ్రీనివాస్ రావు**



కౌడిపల్లి మేజర్ న్యూస్: బ్యాంకు లింకేజీ ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సూచించారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని మహిళా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరంలో కార్యాల సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకు లింకేజీలు ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని ఆదేశించారు అలాగేద మొండి బకాయిలు తగ్గించాలని అన్నారు శ్రీనిధి 100 శాతం పూర్తి చేయాలని మొండి బకాయిలు తగ్గించాలని సంఘాల సభ్యులకు సుస్థిరా ఆధయం ఉండే విధంగా జీవనోపాదులు కలిగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సంగమేశ్వర్ సీసీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు బాదకరం

జహీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ గొర్రెల మేకల పెంపకం సంఘం దారుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై హైదరాబాద్ లోని ఇందిరాక పార్కు ధర్నా చౌక్ వద్ద గొల్ల కురుమల ధర్నా కార్యక్రమానికి బయల్దేరిన నియోజకవర్గ గొల్ల కురుమ సంఘం నాయకులు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాలూకా యువత అధ్యక్షులు రాజా రమేష్ లను ఉదయం ఇంటి వద్ద ముందస్తు అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ తరలించి తర్వాత సొంత పూచీకత్తు పై విడుదల చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ గొల్ల కురుమలకు రూ. 2 లక్షల నగదు బదిలీ ద్వారా 2 వ విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీచ్చి, గొర్రెలను పంపిణీ చేయకపోవడం బాధాకరమన్నారు. గోల్ల కురుమల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు.